క్లుప్తంగా

మీ సేవలు అభినందనీయం



పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందిస్తున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప అర్బన్: ఇటీవలి కాలంలో జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలను అందచేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులను నిర్వర్తించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ప్రశంసాపత్రాలను అందుకున్న పోలీస్ సిబ్బంది వివరాలు ....

– అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రొద్దుటూరు టూటౌన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. చంద్రానాయక్ , తాళ్ల ప్రొద్దుటూరు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఎస్. వెంకటశివలను ఎస్పీ అభినందించారు. అలాగే ఖాజీపేట నైట్ పెట్రోలింగ్ బీట్ సిబ్బంది కానిస్టేబుల్ సి. గురువయ్య , హోంగార్డు జి. చంద్రశేఖర్‌రెడ్డిలను ఎస్పీ అభినందించారు.

– అలాగే బ్లూకోల్ట్ కానిస్టేబుల్ బి. నాగేంద్ర , హోంగార్డు శ్రీనివాసులును అభినందించారు.

25 న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: ఈ నెల 25న ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలను వెంటనే ఉపసహరించుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సీపీసీపీఎం జిల్లా కార్యాలయంలో పెరిగిన విద్యుత్ చార్జీలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు అసలు కన్నా, కొసరు చాలా ఎక్కువగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు రామ్మోహన్, సత్తార్ , బి.మనోహర్, జి.శివకుమార్, కే.శ్రీనివాసులు రెడ్డి, వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో పూజలు



కడప కల్చరల్ : కడప నగరం శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో మంగళవారం భక్తులు దోష నివారణ కోసం రాహుకాల పూజలను నిర్వహించారు. తొలుత అమ్మవారి మూలమూర్తిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజా విదానాన్ని తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. భక్తులు అమ్మవారికి నిమ్మకాయ దీపాలను వెలిగించి మొక్కుకున్నారు.

అభ్యుదయ సాహితీవేత్త తాపీ ధర్మారావు

కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం ప్రసిద్ధ అభ్యుదయ సాహితీవేత్త, పాత్రికేయులు, హేతువాది తాపీ ధర్మారావు 137వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది ముందుగా తాపీ ధర్మారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ తాపీ ధర్మారావు గొప్ప అభ్యుదయ సాహితీవేత్త, పాత్రికేయుడు, హేతువాది, సంఘ సంస్కర్త అని అన్నారు. చేమకూర వేంకటకవి రచించిన ×విజయవిలాస€ కావ్యానికి ఆయన రాసిన ×హృదయోల్లాస€ వ్యాఖ్యకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందన్నారు. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి , లైబ్రరీ అసిస్టెంట్ హరిభూషణ రావు మాట్లాడారు. కార్యక్రమంలో బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

కడప కల్చరల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షులు వలికల గౌరీశంకర్ మంగళవారం క్లబ్ ప్రధాన కార్యాలయంలో తండ్రి చంద్రశేఖర్ సంస్మరణగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కె.చిన్నపరెడ్డిలు పర్యవేక్షించారు. 500 మందికి పైగా అన్నదానం చేశారు. కార్పొరేటర్లు సూర్యనారాయణరావు, శివ కేశవ, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో..

కడప కల్చరల్/ కడప ఎడ్యుకేషన్ :స్థానిక ఇందిరానగర్‌లోగల పద్మావతి వృద్ధుల ఆశ్రమంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లయన్ కల్లూరు బాలయల్లారెడ్డి మంగళవారం అన్నదానం చేశారు. తన తండ్రి చిన్న యల్లారెడ్డి సంస్మరణగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రిటైర్డ్ డిప్యూటీ ఈఓ నాగమునిరెడ్డి, జాస్తి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి



కడప కార్పొరేషన్: మాసాపేటలో వినాయకుని విగ్రహం వద్ద డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు తదితరులు

కడప కార్పొరేషన్: కడప నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం చిన్నచౌకులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ విగ్రహానికి మేయర్ సురేష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాసాపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులు త్యాగరాజు, లక్ష్మీనారాయణ, దత్తసాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కడప నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన నిలువెత్తు భారీ మట్టి వినాయకునికి మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, అడిషనల్ ఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ భరద్వాజ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, సూపరింటెండెంట్ జి. శివకుమార్, విశ్వనాథరెడ్డి, కార్పొరేటర్ ఎం. సుబ్బారెడ్డి, డివిజన్ ఇన్‌చార్జులు కె. రాజశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఏ. బాలక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

– మాసాపేటలో మార్కెట్ యార్డు డైరెక్టర్ సంపత్ కుమార్, చైతన్య ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బంగారు నాగయ్య, సుభాన్‌బాషా, షంషీర్, సమరనాథ్‌రెడ్డి, టీపీ వెంకట సుబ్బ మ్మ, ఉమామహేశ్వరి, రత్నకుమారి, సునీత, శ్రీదేవి పాల్గొన్నారు.

అన్నదానం

కడప నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌చంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు ఎం.సుబ్బారెడ్డి, బాల స్వామిరెడ్డి, మల్లికార్జున, డివిజన్ ఇన్‌చార్జులు డిష్ జిలాన్, మల్లికార్జున కిరణ్ పాల్గొన్నారు.

పాలెంపల్లిలో ..

కడప నగర శివార్లలోని పాలెంపల్లెలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండో రోజైన మంగళవారం భక్తులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెన్నూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కడప అర్బన్: కడప నగరంలో నబీకోటలోని గంగమ్మగుడి వీధిలో శ్రీ వరసిద్ధి వినాయక చవితి 21వ వార్షికోత్సవ ఉత్సవాలను సోమ, మంగళవారాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, నబీకోట గంగమ్మ గుడి వీధి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నగర శివార్లలోని 45వ డివిజన్ ఊటుకూరు గ్రామంలో సోమ, మంగళవారాల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అందరూ ఆనందంగా పండుగను నిర్వహించుకున్నారు. గ్రామంలోని దేవళంపల్లెలోని శ్రీలక్ష్మీ చెన్న కేశవ ఆలయం, కొత్త పల్లిలోని రామాలయం, ఇతర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

కడప కల్చరల్ : కడప నగరం అక్కాయపల్లెలో భారీ గణేశుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. నగరంలో అన్ని విగ్రహాల కంటే ఎంతో ఎత్తయిన ఈ విగ్రహాన్ని నగర వాసులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. 83 అడుగుల ఎత్తయిన ఈ విగ్రహాన్ని నిర్వాహకులు ఎకో ఫ్రెండ్లీ పద్ధతిలో రూపొందించడం విశేషం.

– బీకేఎం వీధిలోని పుల్లగూరి శేషయ్య వీధిలో స్థానిక యువకులు శైలేష్ జైన్, చంద్ర నాగేంద్రలు గవ్వలతో గణపతి విగ్రహాన్ని రూపొందించారు. దీనికోసం వారు విజయవాడ నుంచి ఐదు కిలోల గవ్వలను తెప్పించి పది రోజులపాటు కష్టపడి గణపతి విగ్రహాన్ని కనుల పండువగా రూపొందించారు. లయన్ దేవతి రవి, ఆకుల సుధీర్ తుది మెరుగులు దిద్దారు.

శిలామూర్తిగా....

కడప నగర సమీపంలోని పాలకొండలకు ఆహ్లాదం కోసం వెళ్లిన భక్తులకు అక్కడి శిలలపై గణపతి రూపం కనిపించింది. స్పష్టంగా గణపతి ముఖం, కిరీటం, తొండం పోల్చుకున్న భక్తులు వినాయకచవితి పర్వదిన సందర్భంగా పాలకొండల్లో సహజ శిలామూర్తిగా గణపతి దర్శనమిచ్చాడని భావించి ఆ ప్రాంతాన్ని వెంటనే శుభ్రం చేశారు. పూలు, తదితరాలతో అలంకరించారు. అప్పటికప్పుడు పూజా ద్రవ్యాలు తెచ్చి పూజలు చేశారు. విషయం తెలుసుకున్న పలువురు పాలకొండలకు వెళ్లి శిలామూర్తిగా ఉన్న గణపతిని దర్శించుకున్నారు.

వినాయకునికి జెడ్పీ చైర్మన్ విశేష పూజలు

కడప సెవెన్‌రోడ్స్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి విశేష పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్నామన్నారు. అలాగే జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నారాయణ , జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమణారెడ్డితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుని సేవలో జిల్లా ఎస్పీ

కడప అర్బన్: వినాయక చవితి పండుగ సందర్భంగా సోమవారం కడప నగరంలోని రాజీవ్ పార్క్, అక్కాయపల్లి, ఎన్జీఓ కాలనీలోని గణేశుని మండపాలకు వెళ్లి అక్కడ నిర్వహించిన పూజల్లో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని, మత సామరస్యానికి ప్రతీక అయిన జిల్లా పేరు ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలనీ, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఎస్పీ వెంట కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ కె. అశోక్‌రెడ్డి, చిన్నచౌక్ సీఐ నరసింహారెడ్డి, ఒన్‌టౌన్ సీఐ ఎస్.వి నాగరాజు, కడప తాలూకా సీఐ రాజా పాల్గొన్నారు.



కడప అర్బన్: రాజీవ్ పార్క్ వద్ద పూజల్లో పాల్గొన్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప కల్చరల్ : కడప నగరం అక్కాయపల్లెలో భారీ వినాయకుడు



కడప సెవెన్‌రోడ్స్ : పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి



కడప కార్పొరేషన్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



కడప కార్పొరేషన్: నగరపాలక కార్యాలయం ఎదుట అన్నదాన కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌చంద్



కడప వైఎస్‌ఆర్ సర్కిల్: ఊటుకూరు శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వినాయకుడు



కడప అర్బన్: నబీకోట గంగమ్మ గుడి వీధిలో వినాయకుని పూజలో పాల్గొన్న భక్తులు



కడప కల్చరల్: కడప నగరం బాలాజీ నగర్‌లో..



కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నగరంలోని శ్రీనివాస అపార్ట్‌మెంట్ వద్ద..

నేడు వినాయక నిమజ్జనం

కడప కల్చరల్ : ఆది పూజల దేవుడు గణపతి నిమజ్జనం బుధవారం నిర్వహించనున్నారు. సోమవారం వినాయక చవితిని జరుపుకోగా, ఆరోజు సాయంత్రమే ఇళ్లల్లో ప్రార్థనలు అందుకున్న చిట్టి, మట్టి గణపయ్యలను సమీపంలోని నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. వీధి కూడళ్లలోని పందిళ్లలో ఏర్పాటు చేసిన పెద్ద విగ్రహాలలో 90 శాతం బుధవారం నిమజ్జనం చేయనున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసుశాఖలను సమన్వయం చేసి ఏర్పాటు చేసింది.

– కడప నగరంలోని దేవుని(పాత)కడప చెరువులో ఎక్కువశాతం విగ్రహాలను నిమజ్జనం చేయనుండగా ఫాతిమా మెడికల్ కళాశాల సమీపంలో కేసీ కెనాల్‌లలో నిమజ్జనం చేసేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. కడప నగరం నుంచి దేవునికడప వెళ్లేందుకు, కృష్ణా థియేటర్ వద్ద నుంచి చెరువు వరకు వన్ వేలో విగ్రహాలుగల వాహనాలను తరలించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. తిరిగి వచ్చేందుకు మను పాలిటెక్నిక్ వద్ద నుంచి గల రోడ్డు ద్వారా నగరంలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేందుకు వీహెచ్‌పీ, వినాయక ఉత్సవ కమిటీలు తమవంతుగా సహకారాన్ని అందిస్తున్నాయి.

– కృష్ణా సర్కిల్ వద్ద, పాతకడప చెరువు కట్టపైన రెండు కంట్రోలింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి భక్తులకు సూచనలు, సలహాలు ఇస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చూసేందుకు సిద్ధమయ్యారు. ఐదవరోజు శుక్రవారం విగ్రహాలను తరలించేందుకు ఇష్టపడరు, తొమ్మిది రోజులకు నిమజ్జనం చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని భావిస్తున్న భక్తులు ఎక్కువ శాతం విగ్రహాలను బుధవారం నాడే నిమజ్జనం చేసేందుకు సిద్ధమయ్యారు.

విగ్రహ కమిటీ సభ్యులకు కౌన్సెలింగ్



వినాయకుని విగ్రహకమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ ఎన్.వి నాగరాజు

కడప అర్బన్: వినాయక చవితి సందర్భంగా కడప ఒన్‌టౌన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేశుని మండపాల కమిటీ సభ్యులకు మంగళవారం కడప నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సీఐ ఎన్.వి నాగరాజు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాల కమిటీ సభ్యులు ఎలాంటి డీజేలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహ కమిటీలు తగిన జాగ్రత్తలు తీసుకుని నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే క్రమంలో వీధుల్లో వున్న వారికి ఎలాంటి రంగులు వేయరాదన్నారు. ఎలాంటి ఘటన చోటు చేసుకున్నా డయల్ 100, 112, కడప ఒన్‌టౌన్ సీఐ 91211 00510కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కడప ఒన్‌టౌన్ ఎస్ఐ రంగస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : పర్యావరణ పరిరక్షణకు పరిశ్రమల యాజమాన్యాలు తమవంతుగా తోడ్పాటు అందించాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ సూచించారు. మంగళవారం పర్యావరణ సమస్యలపై కడప నగరం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న చైతన్య కెమికల్స్, శ్రీ పవన్ కెమికల్స్‌లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకతను గుర్తించాలన్నారు. ఇది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకమని గుర్తించాలన్నారు. ఇంధన వాడకం, కాలుష్యం కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలన్నారు. అనంతరం పర్యావరణ సంరక్షణ చట్టం , వాయు కాలుష్య నివారణ నియంత్రణ చట్టం , నీటి కాలుష్య నివారణ నియంత్రణ చట్టం , హానికర వ్యర్థాల నియంత్రణ చట్టం , బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల చట్టం , ధ్వని కాలుష్యం నియంత్రణ చట్టం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహాయ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, చైతన్య కెమికల్స్ డైరెక్టర్ రామ్మూర్తి, మేనేజర్, శ్రీ పవన్ కెమికల్స్ ఇన్‌ఛార్జి సుబ్బారావు, సంతోష్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

కడప కోటిరెడ్డిసర్కిల్ : తమ సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కడప నగర మేయర్ సురేష్‌బాబును కోరారు. ఈమేరకు వారు మేయర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఏపీఎస్ ఆర్టీసీలో 1.9.2014కు ముందు రిటైర్డ్ అయిన దాదాపు 8 వేల మంది ఉద్యోగులు నామమాత్రపు పెన్షన్ అందుకుంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి ఉద్యోగికి కనీసం రూ. 8000 జీవనభృతి కింద చెల్లించేలా చూడాలన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు రఘునాథరెడ్డి, మురళీమోహన్, ఆదినారాయణరెడ్డి, సర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో అపూర్వ ఆదరణ

వల్లూరు : మండలంలోని తప్పెట్ల గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి, మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డిలకు స్థానిక నేతల ఆధ్వర్యంలో ప్రజలు భారీ గజ మాలతో స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. అర్హత వుండి ఏవైనా పథకాలు అందకున్నా, ఏవైనా ఇతర సమస్యలు వున్నా తెలపండి వాటిని పరిష్కరిస్తామని వారు ప్రజలకు భరోసా ఇస్తూ వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు రఘునాథరెడ్డి, రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, బాల మైసూరారెడ్డి, ముకుందారెడ్డి, సుబ్బిరెడ్డి, పుత్తా శ్రీనివాసులురెడ్డి, వెంకట్రామిరెడ్డి, సాయినాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, పాల సుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, హరియాదవ్, ఓవీ సుబ్బారెడ్డి, సతీష్ రెడ్డి, శంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవో పీఆర్‌డీ ప్రసాద్, ఎంఈవో లిల్లెమ్మ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్‌టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డిలకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ప్రారంభమైన శ్రీరంగనాథుడి పవిత్రోత్సవాలు



హనుమద్వాహనంపై శ్రీరంగనాథుడు

పులివెందుల టౌన్ : పట్టణ సమీపంలోని అతి పురాతన శ్రీరంగనాథస్వామి ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీరంగనాథుడు సతీసమేతుడై హనుమంతుని వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ శ్రీరంగనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది వినాయక చవితి మరుసటి రోజు నుంచి 9రోజుల పాటు శ్రీరంగనాథుని ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. స్వామివారిని దర్శించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలి వస్తారు. భక్తులకు ఆలయంలో ఎటువంటి సమస్యలు లేకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పూజలో ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణలు పాల్గొన్నారు.

‘జగనన్నకు చెబుదాం’విజయవంతం చేయాలి

చెన్నూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంపై మండల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సీహెచ్ వెంకటసుబ్బయ్య పాల్గొని మాట్లాడారు. బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరగబోయే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజుతోపాటు 18 మంది జిల్లా ముఖ్య అధికారులు పాల్గొంటారని తెలిపారు. నేడు జరగబోయే స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పఠాన్ అలీఖాన్, ఎంపీడీవో సురేష్ బాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంప్


కమలాపురం : మండలంలో ఈనెల 20వ తేదీ నుంచి మొబైల్ ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20, 21వ తేదీల్లో చిన్నచెప్పలి సచివాయలయంలో, 22, 23న ఎల్లారెడ్డిపల్లె సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. అలాగే 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కోగటం సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అత్యాధునిక వసతులతో ఆసుపత్రి

– నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) అత్యాధునిక వసతులతో నిర్మాణం చేపట్టారు. రూ.8.5కోట్లతో 1.4 ఎకరాల్లో విశాలమైన గదులతో ఆసుపత్రిని నిర్మించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో నిధులు మంజూరు చేయించి కొత్త భవనం నిర్మించేలా చేశారు. కమలాపురం, వల్లూరు, ఖాజీపేట, చాపాడు మండలాలకు చెందిన రోగులు వైద్య సేవల కోసం నిత్యం ఈ ఆసుపత్రికి వస్తుంటారు. వైద్యులు కూడా అప్పటి పాత ఆసుపత్రి భవనంలో బిక్కు బిక్కు మంటూ వైద్య సేవలు నిర్వహించే వారు. వర్షాకాలంలో ఎటు చూసిన కారుతూ ఉండేది. ఈ విషయాలను దగ్గరగా చూసిన ఎమ్మెల్యే కొత్త భవనం నిర్మించాలని నిధులు విడుదల చేయించారు. అత్యాధునిక వసతులతో 30 పడకల ఆసుపత్రి భవనం నిర్మించారు. ఇందులో రెండు ఆపరేషన్ థియేటర్లు, గైనిక్, డెంటల్, జనరల్ వార్డులతో సహా 42 గదులు నిర్మించారు. మార్చురి గది అదనంగా నిర్మించారు. ఇందులో బ్లడ్ బ్యాంక్, ల్యాబ్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లు ఏర్పాటు కానున్నాయి.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే మేడా



ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ను సత్కరిస్తున్న రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

కడప కార్పొరేషన్: ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ను రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఎస్పీ బంగళాలో ఆయన్ను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఎం. వేణుగోపాల్‌రెడ్డి, పి. సుధాకర్, హెచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, పి. మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి. జి. శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.